# నిర్వహణ నైపుణ్యాల పెంపే సీఓఈఈటీ లక్ష్యం

## ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వితేజ్ ఇమ్మడి





విశాఖపట్నం, జూన్ 18(ఆంధ్రప్రభ): సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ఈ నెల 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫైనాన్స్ అండ్ మేనేజీరియల్ అకౌంటింగ్ శిక్షణ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పాల్గొని శిక్షణార్థులతో మమేకమయ్యారు.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), విశాఖపట్నం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి చెందిన ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఎన్ఆర్ఈడీ క్యాప్ సంస్థల అధికారులు, ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, ఇంధన రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు, ముఖ్యంగా ఎనర్జీ ట్రాన్సిషన్ నేపథ్యంలో ఉద్యోగులు నిరంతర అధ్యయనం, నూతన పరిజ్ఞానంపై అవగాహన, నిర్వహణ నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక నిర్వహణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధి ద్వారా సంస్థల పనితీరు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.విద్యుత్ రంగం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగులను తీర్చిదిద్దేందుకు సీఓఈఈటి ద్వారా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఐఐఎం విశాఖపట్నానికి చెందిన అధ్యాపకులు వికాస్ సంగ్వాన్, తమలి చక్రబర్తి ప్రోగ్రామ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తూ శిక్షణ అందిస్తున్నారు.

## ఉక్కు ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేత?

విశాఖపట్నం, జూన్ 18(ఆంధ్రప్రభ): ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఎస్ ఎం ఎస్ 1 లో జరిగిన భారీ ప్రేలుడులో 10 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే.అయితే ఈ సంఘటన నేపథ్యంలో ఎస్ ఎం ఎస్1,2 విభాగాలు,ఇతర విభాగాలకు చెందిన సుమారు 22 మంది ఉద్యోగులను యాజమాన్యం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.వీరితో బాటు దుర్ఘటనలో చనిపోయిన అధికారి గోల్డ్ కుమార్ మృత దేహాన్ని ఆయన స్వస్థలం బీహార్ రాష్ట్రానికి ముందుగా అనుకున్న ఎయిర్ లిఫ్ట్ లో కాకుండా, రోడ్డు మార్గాన అంబులెన్స్ లో పంపించారనే కారణంతో ఇద్దరు హెచ్ ఆర్ విభాగం ఉద్యోగులను కూడా యాజమాన్యం సస్పెండ్ చేసింది.కాగా, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం గురువారం వీరందరిపై ఉక్కు యాజమాన్యం సస్పెన్షన్లను ఎత్తివేసినట్లు తెలిసింది.అయితే విచారణ మాత్రం కొనసాగుతుందని సమాచారం.

## నగరంలో గోద్రెజ్ ఇంటీరియో



సీతమ్మపేట, జూన్ 18(ఆంధ్రప్రభ): గోద్రెజ్ ఎంటర్ ప్రైజెస్ గ్రూప్ కు చెందిన ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ గోద్రెజ్ ఇంటీరియో విశాఖపట్నంలో సరికొత్త కంపెనీ సొంత స్టోర్‌ను గురువారం ప్రారంభించింది. ద్వారకానగర్ ఏరియా లో ఎనిమిది వేల చదరపు అడుగుల భారీ వైశాల్యంలో ఏర్పాటైన ఈ స్టోర్ ఆంధ్రప్రదేశ్లోనే అత్యంత పెద్దది కావడం విశేషం అని గోద్రెజ్ ఇంటీరియో కన్స్యూమర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ డాక్టర్ దేవ్ నారాయణ అన్నారు. విశాఖపట్నం కొత్త స్టోర్ అనేది కస్టమర్ల ఆలోచనలకు తగ్గట్టుగా ఉండే మంచి డిజైన్లు, క్వాలిటీ ఫర్నిచర్ ను వారికి మరింత దగ్గర చేయాలనే మా నిరంతర ప్రయత్నానికి నిదర్శనం అన్నారు.

## మేడ్ ఇన్ ఇండియా

విశాఖపట్నం,జూన్ 18 (ఆంధ్రప్రభ): సరికొత్త మినీ కంట్రీ మ్యాన్ సీ నేడు భారత మార్కెట్లో ప్రవేశించింది. తాజా తరం కంట్రీమ్యాన్ ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియాగా, చెన్నైలోని బీఎండబ్ల్యూ గ్రూప్ తయారీ కేంద్రంలో పెట్రోల్ వేరియంట్గా స్థానికంగా ఉత్పత్తి చేయబడుతోంది. ఈ వాహనానికి సంబం ధించిన బుకింగ్‌లు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మినీఇండియా అధీకృత డీలర్‌షిప్‌లలో ప్రారంభమయ్యాయి. డెలివరీలు కూడా తక్షణమే ప్రారంభం కానున్నాయి. బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రతినిధి హర్దీప్ సింగ్ బ్రార్ మాట్లాడుతూ సరికొత్త మినీ కంట్రీ మ్యాన్ సీ నిస్సందేహంగా ఒక కొత్త రకమైన భారీతనం కు నిర్వచనంగా నిలుస్తుంది.

## ఫారిన్ అడ్మిట్స్‌తో భాగస్వామ్యం ద్వారా క్రిజాక్

విశాఖపట్నం, జూన్ 18 (ఆంధ్ర్‌ప్రభ) : భారతదేశంలోని ప్రమ ఖ టెక్నాలజీ ఆధారిత అంతర్జాతీయ విద్యార్థి మొబిలిటీ ప్లాట్‌ఫారమ్‌లో ఒకటైన క్రిజాక్ లిమిటెడ్, ఈ రోజు ఎడ్యుమెంట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్లో వ్యూహాత్మక పెట్టుబడిని పెట్టినట్లు వెల్లడించింది. ఫారిన్‌అడ్మిట్స్ ఆపరేటర్గా ఎడ్యుమెంట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ చిపరిచితం. ఫారిన్‌అడ్మిట్స్ అనేది ఒక ఏఐ-ఫస్ట్ స్టూడెంట్ మొబిలిటీ ప్లాట్ఫామ్, ఇది లక్ష మందికి పైగా విద్యార్థులకు సేవలు అందించటంతో పాటుగా రూ. 1,500 కోట్లకు పైగా విద్యా రుణాలను అందించింది. కంపల్సరీ కన్వర్టబల్ డిబెంచర్లు (సిసిడిలు), కంపల్సరీ కన్వర్టబల్ ప్రిఫరెన్స్ షేర్ల (సిసిపిఎస్) ద్వారా రూపొందించబడిన ఈ పెట్టుబడి, సాంకేతికత ఆధారిత, ఫుల్ స్టాక్ స్టూడెంట్ మొబిలిటీ ప్లాట్ఫా రమ్గా క్రిజాక్ మారుతున్న పరిణామంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

---

**పంజాబ్ నేషనల్ బ్యాంక్ / punjab national bank** ...the name you can BANK upon !

ఎస్ఎఎంబి, చెన్నై, 4వ అంతస్తు, పిఎన్‌బి టవర్, నెం.46-49, రాయపెట్ట హైరోడ్, సిహెచ్-14
మెయిల్ : zs8341@pnb.bank.in ఫోన్ : 044-28112261-90

**సవరణ**

ఇది 28.07.2026 న నిర్ధారించబడిన క్రమ సంఖ్య 1 వద్ద పేర్కొన్న **మెసర్స్ విజయ నిర్మాణ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క స్థిరాస్తి / హామీగల ఆస్తి అమ్మకం కొరకు 17.06.2026న **ది న్యూ ఇండియన్** ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) మరియు ఆంధ్రప్రభ - విశాఖపట్నం మరియు విజయనగరం ఎడిషన్‌లో ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన తేది 15.06.2026 యొక్క ప్రచురణకు సంబంధించి ఉన్నది.
పైన పేర్కొనబడిన ప్రచురణకు సంబంధించి అందులో పేర్కొనబడిన ఇఎండికి సంబంధించి ఇట్టి సవరణ ఉంది. సదరు ఆస్తి కొరకు ఇఎండి రూ.20,62,000/- (ఇరవై లక్షల అరవై రెండు వేల రూపాయలు మాత్రమే) ను అక్షర దోషం కారణంగా పొరపాటున పేర్కొనడం జరిగింది మరియు దీనిని **రూ.2,06,20,000/- (రెండు కోట్ల ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)** అని చదువుకోగలరు.

తేది: 18-06-2026, | సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి,
ప్రదేశము: చెన్నై | పంజాబ్ నేషనల్ బ్యాంక్, హామీగల రుణదాత

---

**IN THE HONOURABLE COURT OF THE I-ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT, VISAKHAPATNAM**

**O.S.No: 1020 OF 2025**

**Between:**
**Canara Bank (E-Syndicate Bank), Rep by its Branch Manager, DCI Branch, Seethammadhara, Visakhapatnam. ... Plaintiff**
**And:**
**M/s Balaji Biotech and 2 others ... Defendants**

**NOTICE TO THE DEFENDANTS 1 to 3**

**To,**

1. **M/s. Balaji Biotech, Rep. by its Proprietor Nekkanti Veera Venkata Satya Krishna Subrahmanyam, S/o. Venkat Rao,** Hindu, aged: about 62 years, R/o Survey No. 307, Y-Road Junction, Anandapuram, Visakhapatnam.
2. **Nekkanti Veera Venkata Satya Krishna Subrahmanyam, S/o Venat Rao,** Hindu, aged; about 62 years, Meridian Sheir, Flat No. 102, D.No:53-41-49/8/7, KRM Colony Visakhapatnam-16.
3. **P. Srinivasa Rao, S/o Jagannadha Rao,** Hindu, aged: 57 years, residing at D.No:49-34-28, Akkayyapaelm, Near Saibaba Temple, Visakhapatnam-530016.

Please take notice in the above **Suit** filed by the Plaintiff Bank for recovery of money. In this regard, the Hon'ble Court was ordered summons to the Defendants through this paper publication by way of substituted service. Therefore you are hereby requested to appear before the Hon'ble Court either in person or through your counsel with your entire record at **10.30 A.m on 07-07-2026**, failing which the matter will be decided exparte.

**BY THE ORDER OF THE COURT**

**D.K.V.V.S.ASHWANI KUMAR**
**(Advocate for the Decree Holder)**
**D.No: 29-41-12, Opp to District Court**
**Visakhapatnam-20. Ph.No: 90320 33945**

**Visakhapatnam**
**Date: 26-05-2026**

---

**అవంతి ఫీడ్స్ లిమిటెడ్**

సిఐఎన్: ఎల్16001ఎపి1993పిఎల్‌సి095778
నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్ స్క్వేర్, పాండురంగాపురం, విశాఖపట్నం-530003, ఆం.ప్ర., ఇండియా
కార్పొరేట్ కార్యాలయం: జి-2, కాన్‌కార్డ్ అపార్ట్‌మెంట్స్, 6-3-658, సోమాజిగూడ, హైదరాబాద్-500 082. టిఎస్., ఇండియా. టెలి: 040-23310260/261,
ఇ-మెయిల్:investors@avantifeeds.com వెబ్‌సైట్: www.avantifeeds.com

**అవంతి ఫీడ్స్ లిమిటెడ్ యొక్క భౌతిక వాటాల యొక్క బదిలీ మరియు డిమెటీరియలైజేషన్ కొరకు ప్రత్యేక విండో**

సెబీ సర్క్యులర్ నెం.హెచ్ఓ/38/13/11(2)2026-ఎంఐఆర్ఎస్‌డి-పిఓడి/I/3750/2026 తేది: జనవరి 30, 2026 మరియు తదుపరి మా వార్తాపత్రిక ప్రచురణ తేదీ ఏప్రిల్ 09, 2026 మరియు ఫిబ్రవరి 18, 2026ను అనుసరించి భౌతిక వాటాల యొక్క బదలాయింపు అభ్యర్థనల యొక్క తిరిగి దాఖలు చేయు సదుపాయం ఒక సంవత్సర కాలవ్యవధి అనగా **ఫిబ్రవరి 05, 2026 నుండి ఫిబ్రవరి 04, 2027 వరకు** ప్రత్యేక విండో తెరచి ఉంచబడునని వాటాదారులందరికీ ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఇంతకు ముందు సమర్పించిన అట్టి బదిలీ అభ్యర్థనల కొరకు డాక్యుమెంట్లలో వ్యత్యాసం / ప్రక్రియ / లేదా మరేవిధంగానైనా తిరస్కరించబడిన / తిరిగి పంపబడిన లేదా సమర్పించని వాటి కొరకు సదుపాయం అందుబాటులో ఉంటుంది.
31 మార్చి 2021 మరియు జనవరి 06, 2026 వరకు ఇంతకు ముందటి గడువు తేదీ మిస్ అయిన పెట్టుబడిదారులు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యూనిట్ : అవంతి ఫీడ్స్ లిమిటెడ్, సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం.లు.31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500032, (ఇ-మెయిల్ ఐడి : einward.ris@kfintech.com, టోల్ ఫ్రీ 1-800-309-4001) వారికి అవసరమైన డాక్యుమెంట్లు జతపర్చుట ద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుటకు ప్రోత్సహించబడినారు.
**గమనిక** : వాటాదారులందరూ ఆర్‌టిఎ/డిపాజిటరీ పార్టిసిపెంట్లతో వారి ఇ-మెయిల్ ఐడిలు అప్‌డేట్ చేసుకోవాల్సినదిగా కోరడమైనది.

**అవంతి ఫీడ్స్ లిమిటెడ్** తరపున
సం/- సి. రామచంద్రరావు
జెఎండి & సిఎస్
డిఐఎన్ : 00026010

ప్రదేశం : హైదరాబాద్
తేది : 18.06.2026

---

**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ**

**రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు సూచనలు/**

**Rc.No.6/2015/2025/G1/ACP-I/Bheemili Zone, Date:17-06-2026**

కమిషనర్, మహా విశాఖ నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు ఘంటస్తంబమ్ మీదుగా ఎంఆర్ఓ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ జంక్షన్ వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే నిమిత్తం 30'-00" గల రహదారిని 66"-00" రహదారిగా అభివృద్ధి చేయుటకు ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరించి ప్రతిపాదిత ఘంటస్తంబమ్ మీదుగా ఎంఆర్ఓ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ జంక్షన్ వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 66'-00" వెడల్పు గల రహదారి భీమునిపట్నం టౌన్ సర్వే నెంబర్లు 1019,1020,1090,1091,1017,1089,1152,1154,1156,1157,1350,1016,1005,1006,1007,1013,1015,1014,720,721,719,718,716,715,697,714,712,713,711,708,707,702,753,752,751,749,748,742,739,738,737,731,727,726,725,724,723,722,997,996,995,988,989,987,984,986,479,478,477,475,474,476,469,470,468,467,462,461,460,457,455,443,454,451,452,453,430,428,427,495,500,496,497,498,499,501,502,536,545,546,552,553,554,555,556,557,558,564,566,567,570,571,572,574,573,580,581,582,425,406,412,411,410,409,407,405,400,399,207,208,209,262,210,210,213,214,215,206,415,426,424,423,422,420,419సదరు రోడ్డు 66'-0" అడుగులగా ఆమోదం పొందిన మాస్టర్ ప్లాన్ . జి.వో. ఎం.ఎస్. నెం.136, తేది. **08.11.2021** నందు ప్రతిపాదించి యున్నారు.

| S.No | Proposed Road width as per Draft RDP | Right Side | Left Side | Total |
|---|---|---|---|---|
| 1 | 66ft | 64(R1-R64) | 81(L1-L81) | 145 |

అందువల్ల, ప్రజలు తమ అభ్యంతరాలు / సూచనలు జి.వి.యం.సి. నందు సమర్పించి సమాచారము అందజేయవలసినదిగా కోరడమైనది. దీనికి సంబంధించి ఘంటస్తంబమ్ మీదుగా ఎంఆర్ఓ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ జంక్షన్ వరకు 1.00కి.మీ పొడవుతో కలుపుతూ 66'-0"అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రహదారికి సంబంధించిన ఆర్‌డిపి పై ఆమోదానికి సంబంధించి జివిఎంసి ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి 15 రోజులలోపు సూచనలు/అభ్యంతరములు మొదలగునవి లేనట్లయితే రహదారి అభివృద్ధి ప్రణాళిక ఆర్‌డిపి యొక్క ఆమోదము నిబంధనల ప్రకారము ప్రాసెస్ చేయబడుతుంది.

**సం/- కమిషనర్, జి.వి.ఎం.సి**

---

**అవంతి ఫీడ్స్ లిమిటెడ్**

సిఐఎన్: ఎల్16001ఎపి1993పిఎల్‌సి095778
నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్‌స్క్వేర్, పాండురంగాపురం, విశాఖపట్నం-530003, ఆం.ప్ర., ఇండియా.
కార్పొరేట్ కార్యాలయం: జి-2, కాన్‌కార్డ్ అపార్ట్‌మెంట్స్, 6-3-658, సోమాజిగూడ, హైదరాబాద్-500 082. తెలంగాణ, ఇండియా. టెలి: 040-23310260/261,
ఇ-మెయిల్: investors@avantifeeds.com వెబ్‌సైట్: www.avantifeeds.com

**చెల్లించని డివిడెండ్లు క్లెయిం చేయుటకు రెండవ "సక్షం నివేషక్" 100 రోజుల ప్రచారానికి సంబంధించి వాటాదారులకు నోటీసు**

ఇ-మెయిల్ తేది : మార్చి 27, 2026 ప్రకారం ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఇపిఎఫ్ఎ), కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారిచే మీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా క్లెయిం చేయని మరియు చెల్లించబడకుండా ఉన్న డివిడెండ్లు కలిగిన వాటాదారులందరి లక్ష్యంగా ఏప్రిల్ 01, 2026 నుండి జులై 09, 2026 వరకు వర్తింపుతో రెండవ 100 రోజుల ప్రచారం "సక్షమ్ నివేషక్" ప్రారంభించుటకు కంపెనీలను అభ్యర్థించడమైనది.
తదనుగుణంగా అవంతి ఫీడ్స్ లిమిటెడ్ ("ఎఎఫ్ఎల్"/"కంపెనీ") వారు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్) నకు అవి బదలాయింపునకు ముందు ఏవేని పెండింగ్‌లో ఉన్న డివిడెండ్లు క్లెయిం చేయుట మరియు వారి రికార్డులు అప్‌డేట్ చేయుటకు తన వాటాదారులకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినది.
**ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం** : వారి వివరాలు అప్‌డేట్ చేయుటకు మరియు ఐఇపిఎఫ్ఎ నకు వారు బదలాయించుటకు ముందు వారి వివరాలు మరియు ఏదేని చెల్లించని క్లెయిం లేదా క్లెయిం చేయని డివిడెండ్లు అప్‌డేట్ చేయుటకు వాటాదారుల మధ్య అవగాహన కల్పించుటకు.
**వాటాదారుల నుండి చర్య కోరబడుతున్నది**: సర్క్యులర్‌ను అనుసరించి, వాటాదారులు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా కంపెనీ వారిచే ప్రకటించిన డివిడెండ్ తగిన సమయంలో స్వీకరించుటకు వీలుగా మరియు ఐఇపిఎఫ్‌నకు అట్టి డివిడెండ్ మరియు వాటాలు యొక్క బదలాయింపు నివారించుటకు పాన్, ఇ-మెయిల్, సంప్రదించవలసిన సమాచారం (పిన్ కోడ్, మొబైల్ నెం.తో చిరునామా) బ్యాంక్ ఖాతా వివరాలు మరియు నామినీ వివరాలు మొదలగువంటి వారి కెవైసి వివరాలు అప్‌డేట్ చేసుకోవాల్సినదిగా కోరడమైనది.
వివరాలు అప్‌డేట్ చేయు ఉద్దేశం కొరకు వాటాదారులు దిగువ తెల్పిన ఫారాలు సమర్పించవలసినదిగా కోరడమైనది.

- **ఫారం ఐఎస్ఆర్-1** : స్వయం ధృవీకృత కెవైసి డాక్యుమెంట్లతో పాటు
- **ఫారం ఐఎస్ఆర్-2** : బ్యాంకు వారి ధృవీకరణ + ఒరిజినల్ రద్దు చేసిన చెక్ (పేరు ముద్రించబడిన) లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్/పాస్‌బుక్‌తో
- **ఫారం ఎస్‌హెచ్-13** : పైన తెల్పిన సదరు ఫోలియోలో కొరకు నామినీ వివరాలు అప్‌డేట్ చేయుటకు లేదా **ఫారం ఐఎస్ఆర్-3**: ఒకవేళ నామినేషన్ ఎంపిక చేసుకోవాలి అనుకుంటే.

వాటాదారులు కంపెనీ వెబ్‌సైట్ https://avantifeeds.com/downloads నుండి ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొనగలరు.
**భౌతిక వాటా సర్టిఫికేట్లు కలిగిన వాటాదారులు** : కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, యూనిట్: అవంతీ ఫీడ్స్ లిమిటెడ్, సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం.లు 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500032 (ఇమెయిల్ ఐడి: einward.ris@kfintech.com, టోల్ ఫ్రీ: 1-800-309-4001) వారికి పోస్టుద్వారా అవసరమైన డాక్యుమెంట్లు పంపవలెను.
లేదా ఇ-మెయిల్ ద్వారా: మీ నమోదిత ఇ-మెయిల్ ఐడి నుండి ఇ-మెయిల్ ఐడి - einward.ris@kfintech.com వారికి డిజిటల్‌గా సంతకం చేసిన డాక్యుమెంట్లు పంపవలెను.
**డిమెటీరియలైజ్డ్ వాటాలు కలిగిన వాటాదారులు**: మీ కెవైసి సమాచారం అప్‌డేట్ చేయుటకు మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)లను దయచేసి సంప్రదించగలరు మరియు మీ బ్యాంకు వివరాలు సరి అయినవని నిర్ధారించుకొనగలరు.
కెవైసి అప్‌డేట్ చేయుటకు సంబంధించి లేదా చెల్లించని / క్లెయిం చేయని డివిడెండ్ క్లెయిం చేయుటకు సంబంధించి ఏవేని సందేహాలను వాటాదారులు einward.ris@kfintech.com లేదా investors@avantifeeds.com వారికి చేరు విధముగా పంపగలరు.
వాటాలపై డివిడెండ్లు ఎలక్ట్రానిక్ రూపంలో మాత్రమే చెల్లించవలసి ఉన్నందున, డివిడెండ్లు వాటాదారుల బ్యాంక్ ఖాతానకు మాత్రమే జమ చేయబడును. గడువు తేది అనగా జులై 09, 2026 లోపు అవసరమైన ఫార్మాలిటీస్ పూర్తి చేయుట ద్వారా వారి హక్కులు సంరక్షణ మరియు తగిన విధముగా వ్యవహరించవలసినదిగా వాటాదారులందరినీ మేము కోరుతున్నాము.
ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.avantifeeds.com మరియు స్టాక్ ఎక్ఛేంజ్‌ల యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com పై అందుబాటులో కలదు.

**అవంతి ఫీడ్స్ లిమిటెడ్** కొరకు
సం/-
సి. రామచంద్రరావు
జెఎండి & సిఎస్
డిఐఎన్ : 00026010

ప్రదేశం : హైదరాబాద్
తేది : 18.06.2026